## క్లుప్తంగా

### పర్యావరణాన్ని కాపాడాలి



**దాచేపల్లి :** పర్యావరణాన్ని పరిరక్షించాలని అటవీశాఖ బీట్ అధికారి మనోజ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ రహిత జీవన శైలీ అనే అంశంపై శనివారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీట్ అధికారి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ...అడవిలోని చెట్లను కాపాడాలని, చెట్లను నరికివేయడం వల్ల క్షామం కలుగుతుందన్నారు. చెట్లను పెంచడం వల్ల మనిషికి కావాల్సిన ఆక్సిజన్ అందుతుందని, వర్షాలు కూడా సకాలంలో కురుస్తాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొడ్డు నరసింహరావు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాన్స్‌పార్మర్ దగ్ధం



**పిడుగురాళ్ల:** విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధమైన ఘటన పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రాజస్థాన్ టీ స్టాల్ వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రాజస్థాన్ టీస్టాల్ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమై దానిలోని రసాయనం కారడం వల్ల పక్కనే ఉన్న ఇడ్లీ బండి దగ్ధమై సుమారు రూ. 25 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు షేక్ జానిబాషా తెలిపారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు అగ్నిమాపక శాఖ అధికారులు చేరుకుని మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది.

### ది కేరళ స్టోరీ సినిమాను వెంటనే నిషేధించాలని వినతి

**పిడుగురాళ్ల:** ది కేరళ స్టోరీ సినిమా ప్రదర్శన నిలుపు దల చేయాలి పట్టణంలోని ముస్లింలు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ది కేరళ స్టోరీ సినిమా ప్రదర్శన నిలుపు దల చేయాలని సినిమా హాల్ వద్దకు భారీ ర్యాలీగా వెళ్లి సినిమా నిలుపుదల చేయాలని ధర్నా నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరి ర్యాలీ నిర్వహించి ముస్లింలకు వ్యతిరేకంగా తీసిన సినిమాను వెంటనే నిషేదించాలని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తహసీల్దార్ చక్రవర్తికి మెమోరాండం అందజేశారు.కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ కరిముల్లా మేస్త్రీ, సయ్యద్ ఆరీఫ్, షేక్ ఖాశీం, మస్తాన్‌వలి, అమీర్ అలీ, ఎండీ సిద్దిక్, ఎండీ బాషా మేస్త్రీ, జానిబాబుతోపాటు పలువురు ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

### నేడు జగనన్న నాకౌట్ క్రికెట్ ట్రోఫీ

**పిడుగురాళ్ల:** ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు ఎ. పుల్లారావు, ఎం. దయాకర్, రత్నబాబులు శనివారం తెలిపారు. క్రికెట్ పోటీలను ప్రారంభించేందుకు గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరు కానున్నారు. కాసు కోసం లోకల్ యూత్ ఆధ్వర్యంలో వైనాట్ 175 జగనన్న నాకౌట్ క్రికెట్ ట్రోఫీ తెలుగు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.175175, రెండవ బహుమతి రూ.100175, మూడవ బహుమతి రూ. 60175, అంతేకాకుండా మ్యాన్ ఆఫ్‌దీ సీరిస్, బెస్ట్ బ్యాడ్స్‌మెన్, బెస్ట్ బౌలర్ ట్రోఫీలు కూడా అందించటం జరుగుతుందని వారు తెలిపారు.

### ప్రవేశానికి దరఖాస్తుల గడువు పొడగింపు

**పిడుగురాళ్ల:** ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం గడువు పొడిగించిందని ఎంఈఓ ఒంగోలు రాజు శనివారం తెలియజేశారు. ఆర్‌టీఐ యాక్ట్ ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25 శాతం ఉచిత ప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం సమయాన్ని పొడిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఎంఈఓ ఒంగోలు రాజు పేర్కొన్నారు.

### శావల్యాపురంలో ప్రజావేదిక

**శావల్యాపురం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ ఉపాధి పథకం 16వ విడత సామాజిక తనిఖీ మండల ప్రజా వేదిక కార్యక్రమం శనివారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 గ్రామ పంచాయతీలలో 521 పనులకు గాను రూ. 5 కోట్ల 79 లక్షల 14 వేల 437 రూపాయలు వెచ్చించారు. గ్రామాల వారీగా చేసిన పనులు నిధులు వెచ్చింపుపై సదస్సులో వివరించారు. అనంతరం మండలంలోని అన్నీ గ్రామాల వారీగా రీకవరి రూ.76 వేల 936లు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరు గంగవరపు జోసఫ్‌కుమార్, జిల్లా విజిలెన్స్ అధికారి తలారి విజయలక్ష్మి, అవినీతి నిరోధక శాఖాధికారి జి.బాబురావు, ఏపీడీ బూసిరెడ్డి, ఏపీవోలు రాజు, పి.పద్మజా, టీఎలు శ్రీనివాసగుప్తా, సుబ్బారావు, సుధాకర్ ఉన్నారు.

# పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయం

**ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**



లబ్ధిదారులకు కరపత్రాలందించి వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల:** రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసం కష్టపడుతూ ప్రజల సమస్యలను నిత్యం తెలుసుకునేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, దీనిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, మూడవ రోజు ఆదివారం పట్టణంలోని 23వ వార్డులోని సచివాలయ పరిధిలో పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, వార్డు కౌన్సిలర్ మురళి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు కోటి కుటుంబాలకు అన్ని పథకాల కింద మేలు చేసిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని పీఆర్కే చెప్పారు. ఈ నేపథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం, జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మేలు చేస్తున్న గొప్ప సీఎం జగన్ అన్నారు. ఈ సందర్భంగా 300ల కుటుంబాలను 23వ వార్డులో సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, రాష్ట్ర లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, కౌన్సిలర్లు మురళీ, పోలా శ్రీను, చంద్ర కుమార్, మాచర్ల చిన ఏసోబు, మందా సంతోష్, షేక్ కరిముల్లా, మస్తాన్, సుభాని, రామిశెట్టి వెంకటేశ్వర్లు, బి నరసింహారావు, జగన్నాధం శివయ్య, రామాంజనేయరెడ్డి, ఎం శ్రీనివాసరావు, బత్తిన వేణు, షేక్ దస్తగిరి, కో ఆప్షన్ మెంబర్లు జే జేలు పలుకుతూ గడప గడపకు మన కార్యక్రమం నిర్వహించారు. బీసి జిల్లా నాయకులు కామనబోయిన నాగరాజు, వీర్ల లింగయ్య, వీర్ల బోయిన కృష్ణ, కామనబోయిన రమణయ్య, మున్నా శివకృష్ణ, మంజుల సత్యనారాయణ, షేక్ మస్తాన్, తిక్కా కాశయ్య, వి లింగయ్య, ఎం గురవయ్య, వీర్ల బాలకృష్ణ, కామనబోయిన అక్కులు, మాజీ కౌన్సిలర్ వేముల కళ్యాణితో పాటు మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణబాబు, స్థానిక మెప్మా ప్రాజెక్టు మిషన్ మేనేజర్ సుబ్బారావు, అంజలి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ విప్లవం



లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**దాచేపల్లి :** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని, సంక్షేమ పథకాల రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే కాసు నిర్వహించారు. వార్డు పరిధిలో ఉన్న ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాసు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు ప్రభుత్వం పనితీరును అభినందించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాసు అందించారు. రాష్ట్రంలో కుల మతాలు, పార్టీలకు అతీతంగా చూడకుండా అర్హతే ప్రామాణికంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనా సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాసు చెప్పారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనాలో 95 శాతం హామీలను అమలు చేశామని ఆయన చెప్పారు. రూ. 3.50 కోట్లతో రైల్వేస్టేషన్ రోడ్డుని అభివృద్ధి చేస్తున్నామని, నగర పంచాయతీని అన్ని విధాలుగా తీర్చిదిద్ది ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునేలా పని చేస్తామని ఎమ్మెల్యే కాసు అన్నారు.

**కాటేరువాగును అభివృద్ధి చేశాం...**

దాచేపల్లికి ప్రమాదకరంగా ఉన్న కాటేరువాగును మన అందరి ప్రభుత్వంలో అభివృద్ధి చేశామని, ఒక సీఎంగా చంద్రబాబు చేయలేని పనిని సామాన్య ఎమ్మెల్యే అయిన తాను చేసి చూపించామని ఎమ్మెల్యే కాసు చెప్పారు. కాటేరువాగు పొంగి ప్రవహించడం వల్ల దాచేపల్లి పట్టణ ప్రజలకు అపార నష్టం జరిగిందని, చంద్రబాబు సీఎం హోదాలో వచ్చి చూసి వెళ్లిపోయారే తప్ప ఏమి చేయలదేని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కాటేరువాగును ఆధునికీకరణ చేసి పట్టణ ప్రజలకు నష్టం జరగకుండా చూశానని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం సమానంగా చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కాసు కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, వార్డు ఇన్‌చార్జీ కొప్పుల రవికుమార్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు యర్రంశెట్టి సైదారావు, బుగ్గల జానీ, కౌన్సిలర్లు చాట్ల క్రాంతికుమార్, నాగుబండి గురువులు, శ్రీరాం పోలు, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు గుంజా వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీబీఎస్‌సీ ఫలితాల్లో గీతికాలో 100 శాతం ఉత్తీర్ణత



**పిడుగురాళ్ల రూరల్:** సీబీఎస్‌సీ ఫలితాల్లో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో గీతికా సీబీఎస్‌సీ పాఠశాల విద్యార్థులు 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ టి. బాలగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివిన పి. ప్రణీత 92 శాతం మార్కులు సాధించిందని, ఏ గ్రేడులు 60 శాతం , బి గేడ్రులు 30, సీ గ్రేడ్ 10 శాతంతో ఉత్తీర్ణత 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రణీతను పాఠశాల యాజమాన్యం సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ టి. వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపల్ పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### మృతురాలి కుటుంబానికి చేయూత



**మాచర్ల:** పట్టణంలోని వివిధ సచివాలయాల పరిధిలో అకారణంగా మృతి చెందిన వారికి సకాలంలో వైఎస్సార్ భీమా, వివిధ పథకాలందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఈ వి రమణబాబు చెప్పారు. శనివారం పట్టణంలోని 30, 31వ వార్డు కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, వేల్పుల గురవయ్యల సమక్షంలో బాధితురాలి భర్తకు హామీనిచ్చిన విధంగా మట్టిఖర్చుల నిమిత్తం రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. త్వరలోనే బ్యాంకు ద్వారా డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కంభంపాటి భాస్కర్, పోలేపల్లి ఆనంద్, కె సుబ్బారావు, గెల్లిపోగు సామేలు, సచివాలయ అడ్మిన్ లక్ష్మినారాయణ, మహేష్ తదితరులున్నారు.

### లోక్ అదాలత్‌లో 45 కేసుల పరిష్కారం

**పిడుగురాళ్ల:** పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి షర్మిల అధ్యక్షతన జరిగింది. క్రిమినల్ కేసులు, మనోవర్తి, చెక్ బౌన్స్, సివిల్ కేసులు వంటివి సుమారు 45 కేసులు పరిష్కారం చేసి కక్షిదారులకు రాజీ పెట్టించారు. పట్టణ సీఐ జీవీ ఆంజనేయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### వైభవంగా శివాలయం వార్షికోత్సవం

**దుర్గి:** ప్రసిద్ధిగాంచిన కంచరగుంట శ్రీ అన్నపూర్ణాదేవి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శనివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. వేకువ ఝాము నుంచి భక్తుల దర్శనంతో ఆలయం కిక్కిరిసింది. మహిళలు తమ ఇష్ట దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రావిపాటి హరినాధ్ శర్మ శివలింగానికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# నేడు హనుమాన్ జయంతి



ఆంజనేయ స్వామి మూలవిరాట్

**మాచర్ల:** పట్టణంలో శ్రీశైలం రోడ్డులో వేంచేసియున్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పాత మాచర్లలో వేంచేసియున్న శ్రీ సువర్చల సమేత వీరాంజనేయ స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సుప్రభాత వేళ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీవాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు వెళ్ళే రహదారిలో సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, నెహ్రూనగర్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించనున్నట్లు ఆయా దేవాలయాల నిర్వాహకులు తెలిపారు.

**వెల్దుర్తి:** మండలంలోని శిరిగిరిపాడులో వేంచేసి స్వయంభూగా వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు యండపల్లి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారికి సహస్ర కళశాభిషేకం, మన్యసూక్తహోమం, సహస్ర నాగవల్లి, దళపుష్పార్చన, హనుమాన్ చాలీసా పారాయణం, నగర సంకీర్తన, గణపతి పూజా, పుణ్యావచనం, శ్రీపుల్లాభట్ల జగన్నాధశర్మ మెమోరియల్ ట్రస్టు వారిచే 108 లీటర్ల క్షీరాభిషేకం, నాగవల్లి దళ సహస్రనామార్చన, మన్యసూక్త పారాయణం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10గం''ల నుంచి రాత్రి 8గం''ల వరకు మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5గం''లకు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి పరిసర గ్రామ ప్రజలు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

**గురజాల :** మండల పరిధిలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం మనుమాన్ జయంతి వేడుకలు జరుగనున్నాయి. రైల్వే గేటు సమీపంలో శ్రీ పంచముఖ అభయాంజనేయ స్వామి, పల్లెగుంత రోడ్డులో ఆంజనేయ స్వామి, కోత మిషన్ సెంటర్‌లో, గాంధీబొమ్మ సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్‌లో వేంచేసియున్న ఆంజనేయ స్వామి వారి దేవాలయాలు హనుమాన్ జయంతికి ముస్తాబైయ్యాయి. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అర్చకులు సిద్ధం చేశారు. జయంతి పురస్కరించుకుని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# స్టాక్ పాయింట్‌కు చేరిన జగనన్న విద్యా కానుక



జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని స్టాక్ పాయింట్‌కు చేరిన జగననన్న విద్యాకానుక, పుస్తకాలు

**పిడుగురాళ్ల:** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు తెరిచిన వెంటనే జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంను విద్యార్థులకు అందించేందుకు పాఠశాలలకు తెరవకముందే శనివారం పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని స్టాక్ పాయింట్‌కు చేరాయి. పిడుగురాళ్ల మున్సిపాలిటీ, మండలంలోని అన్ని గ్రామాల్లోని 60 ప్రభుత్వ పాఠశాలలకు 34 వేల పాఠ్యపుస్తకాలు, 10,544 యూనిఫాంలను స్టాక్‌పాయింట్‌కు చేరాయి. పాఠశాల ప్రారంభించిన రోజు నుంచే స్టాక్ పాయింట్ నుంచి పట్టణంలోని, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించేందుకు సర్వం సిద్ధం చేసింది. విద్యా విధానంలో నూతన మార్పులు తీసుకుని వచ్చి, విద్యకు ప్రత్యేక స్థానం కేటాయించి, పాఠశాలలో సౌకర్యాలుతో పాటు సరిపడ ఉపాధ్యాయులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళిక ప్రకారం అందిస్తున్నారని ఎంఈఓ ఒంగోలు రాజు, మన్నెం పుల్లారెడ్డి పాఠశాల హెచ్‌ఎం, స్టాక్ పాయింట్ ఇన్‌చార్జి లింగాల ధనలక్ష్మీ తెలియజేశారు.

### విద్యార్థులకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

**పిడుగురాళ్ల:** పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో చింతల పూడి చారిట్రబుల్ ట్రస్ట్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి చేతుల మీదుగా శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ మెరుగైన సమాజం స్థాపించడం కోసం విద్యార్థులు విద్యను అధిరోహిస్తే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కోటా సాయికుమార్, ప్రేమ్, రజాక్, సూర్య పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కాసు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**దాచేపల్లి :** స్థానిక నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లాలో స్థానిక శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి ప్రజల నుంచి శనివారం వినతులు స్వీకరించారు. మండలంలోని కేసానుపల్లి ఎస్టీ కాలనీవాసులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు నెల్లూరి కోటేశ్వరరావు, ఉల్లేరు హనుమంతరావు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. దాచేపల్లిలోని ముత్యాలంపాడు రోడ్డులో దేవాదాయశాఖకు చెందిన భూమిలో కొంతమంది ఇళ్ల పట్టాలు ఉన్నాయని చెప్పి ఇళ్లు కట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, దేవాదాయశాఖకు చెందిన భూమిని ఆ శాఖకే చెందేలా చర్యలు తీసుకోవాలని దాచేపల్లికి చెందిన ప్రజలు ఎమ్మెల్యే కాసుకు వినతిపత్రం అందించి కోరారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కాసు హామీ ఇచ్చారు. పలు గ్రామాల్లో కరెంట్ సమస్యల పరిష్కారం కోసం నాయకులు ఎమ్మెల్యే కాసుతో మాట్లాడారు. కరెంట్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఎమ్మెల్యే కాసు సూచించారు. రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్ తానంగి ప్రవీణ్ కుమార్, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యతో ఎమ్మెల్యే కాసు చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే కాసు ఇచ్చి పరిష్కరించాలని చెప్పారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి తదితరులున్నారు.

# వైఎస్సార్ సీపీ ప్రజా సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

**కారెంపూడి:** మాది ముమ్మాటికి ప్రజల క్షేమం కోరే ప్రభుత్వమని ఎలాంటి వివక్షత చూపని ప్రభుత్వమని అర్హులైన అందరికి కూడా ఏలాంటి బేదాలు లేకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్న ప్రభుత్వమని, మీలా జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజల దగ్గర నుంచి అందిన కాడికి దోచుకుతిన్న హీన చరిత్ర తమది కాదని మండల వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం విలేకర్ల సమావేశంలో టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాలను సవాళ్లను ఖండించారు. అమరావతి భూముల పేరుతో టీడీపీ పెద్దలు దోచుకుంటే జన్మభూమి కమిటీలను అడ్డుపెట్టుకుని స్థానిక నాయకులు ప్రజలను దోచుకున్నారని వాటన్నింటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చరమగీతం పాడిందన్నారు. చివరకు టీడీపీ నాయకులు కార్యకర్తలకు కూడా వారి ప్రభుత్వంలో జరగని మేలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిందని ఆధారాలతో సహా వెల్లడించారు. మీ ప్రభుత్వంలో టీడీపీ నాయకులే లబ్ధిపొందారని కాని జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చిరకాలంగా ఉన్న దళారీ వ్యవస్థను కూకటి వేళ్లతో సహా ప్రభుత్వం పెకలించివేసి పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేసి ప్రజల ముంగిట్లోకే ప్రభుత్వ సేవలను అందిస్తున్న పెద్ద మనస్సున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. ప్రజలే మాకు న్యాయనిర్ణేతలని అందుకే మిమ్ములను 23 సీట్లకే పరిమితం చేసినా ఇంకా బుద్ధిరాలేదా అని ప్రశ్నించారు. తాము ప్రతి గడపకు చేసిన మేలును తలుచుకుని ఏదో విధంగా ప్రజల దృష్టిని మరల్చానే టీడీపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. బుద్ధితెచ్చుకుని రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి పలకాలని పబ్లిసిటీకోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కారెంపూడి సర్పంచ్ రమావతు ప్రమీలాభాయి తేజానాయక్, బత్తుల భైరాగివర్మ తదితరులు మాట్లాడారు.

# క్రీస్తు మార్గాన్ని అనుసరించాలి

**బిషప్ సుధీర్‌కుమార్**

**దాచేపల్లి :** క్రీస్తును ఆరాధించడం ద్వారానే పరలోక రాజ్యంలో చేరుతామని ఈరే మినిస్ట్రీస్ డైరెక్టర్, బిషప్ డాక్టర్ కె. సుధీర్‌కుమార్ అన్నారు. ఈరే మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కేసానుపల్లిలో కన్వీనర్ రెవ. కొత్తపల్లి అబ్రహాం అధ్యక్షతన గత నాలుగు రోజుల పాటు జరిగిన శాంతి స్వస్థత పండుగలు శుక్రవారం రాత్రితో ముగిశాయి. ముఖ్యప్రసంగీకులుగా హాజరైన బిషప్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ..సర్వమానవళిని పాపముల నుంచి రక్షించి పరలోక రాజ్యంలో చేర్చేందుకు క్రీస్తు ఈ లోకంలో జన్మించాడని, పూర్ణ మనస్సుతో క్రీస్తును ఆరాధించాలని చెప్పారు. మారుమనస్సు చెంది పవిత్రవంగా జీవించాలని, క్రీస్తు చెప్పిన విధంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. ఈ సభలో సినీనటుడు సూర్య భగవాన్ సాక్ష్యం చెప్పాడు. ఈ పండుగల్లో విశ్వాసులు క్రీస్తు గీతాలను ఆలపించారు. సభలో పాస్టర్లు కొమ్ము నాగేశ్వరరావు, మురికిపూడి పేతురు, సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు, మాజీ సర్పంచ్‌లు వినుకొండ మాణిక్యరావు, వినుకొండ సుధీర్‌కుమార్, చెట్టిపాగు అంకయ్య, ఏఈఎల్‌సీ డేలిగేట్ వినుకొండ బాబు, చర్చి డేలిగేట్ శ్రీపతి కాశయ్య పాల్గొన్నారు.

# 1998 డీఎస్సీ ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

**మాచర్ల:** 1998లో డీఎస్సీ రాసిన ఉపాధ్యాయులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వారిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం అభినందనీయమని ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషినల్స్ సంఘం అధ్యక్షుడు జెవికెఎస్ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందన్నారు. తల్లిదండ్రుల తరువాత విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయుడిదేనన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు పలువురు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఆవోపా వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చెట్టి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య వృద్ధాశ్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, మేడా వెంకటలక్ష్మి, వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, సైంటిస్టు భవనారి సత్యనారాయణ, విశ్వనాధం, టంగుటూరి ఈశ్వరయ్య, నేరెళ్ల రామకోటేశ్వరరావు, సుభాషిణి, ధనలక్ష్మి, పోలా మల్లిఖార్జునరావు, ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# టూ వీలర్ మెకానికల్ అసోసియేషన్ ఔదార్యం



ఆర్థిక సాయం అందజేస్తున్న లైమ్‌సిటీ టూ వీలర్ మెకానికల్ అసోసియేషన్ సభ్యులు

**మాచవరం:** మాచవరం గ్రామానికి చెందిన సర్వేశ్వరరావు బైక్ మెకానిక్ పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా, ఇటీవల ద్విచక్ర వాహనం మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతి వేళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో లైమ్ సిటీ టూ వీలర్ మెకానికల్ అసోసియేషన్ ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు.

రూ.4 వేలు నగదుతో పాటు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ యూనియన్‌లో సభ్యత్వం ఉన్న బైక్ మెకానిక్‌లు ఇబ్బందుల్లో ఉంటే యూనియన్ తరుపున ఆదుకుంటామని చెప్పారు. యూనియన్ అధ్యక్షుడు టి.వెంకట్రావు, గౌరవ అధ్యక్షుడు సుభాని మేస్త్రి, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.